క్లుప్తంగా

మా మద్దతు హరీశ్‌కే..



మంత్రి హరీశ్‌రావుకు తీర్మాన పత్రాలు అందజేస్తున్న ప్రతినిధులు

సిద్దిపేటజోన్: సిద్దిపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి హరీశ్‌రావుకు మద్దతుగా 11 కుల సంఘాలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. శనివారం సిద్దిపేటలో మంత్రికి తీర్మాన పత్రాలను అందజేశారు. ఏకగ్రీవ తీర్మానం చేసిన వారిలో అంబేద్కర్ సంఘం, నాయి బ్రాహ్మణ, ముదిరాజ్, తెలంగాణ రిటైర్డ్ పోలీస్ అధికారులు, స్కూల్ ఫ్రెండ్స్ అసోసియేషన్, పట్టణ కేబుల్ వర్కర్స్ అసోసియేషన్, గాంధీ చౌక్ వ్యాపార సంఘం, టాక్స్ డ్రైవర్స్ అసోసియేషన్, ఆర్‌ఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నారు. అనంతరం పలువురు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, నాయకులు యోగి, వెంకట్, కడవేర్గ సాయి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారితో బాల్‌రెడ్డి

ములుగు(గజ్వేల్): సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు కొన్యాల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని క్షీరసాగర్‌లో కాంగ్రెస్ నాయకులు రవి, రాజుతో పాటు పలువురు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తారక సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు తీరని అన్యాయం

దుబ్బాక: బహుజన నాయకులను ముఖ్యమంత్రిని చేసే పార్టీకే ముదిరాజ్ సంఘం సభ్యులు మద్దతు ఇవ్వాలని రాష్ట్ర ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షుడు ఉప్పరి నారాయణ అన్నారు. శనివారం పట్టణంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో ముదిరాజ్‌లకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు.

హరీశ్‌రావుకు భారీ మెజార్టీ ఖాయం



మాట్లాడుతున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి



నంగునూరు: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సిద్దిపేటజోన్/సిద్దిపేటఅర్బన్/సిద్దిపేట రూరల్: సిద్దిపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి హరీశ్‌రావుకు భారీ మెజార్టీ ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గ పరిధిలో ప్రచారం నిర్వహించారు. హరీశ్‌రావుకు భారీ మెజార్టీ రావాలని కోరుతూ.. పట్టణానికి చెందిన అంతగిరి కిరణ్, నాగరాజు మోహిన్‌పుర వెంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి వేములవాడ వరకు పాదయాత్ర చేపట్టారు. వీరికి మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు సంఘీభావం ప్రకటించారు. అలాగే నారాయణరావుపేట, సిద్దిపేటరూరల్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కష్టపడే నాయకుడికే మద్దతు..

ఎల్లప్పుడూ ప్రజల కోసం కష్టపడి పనిచేసే హరీశ్‌రావుకు హనుమంతుపల్లి గ్రామమంతా ఏకగ్రీవంగా మద్దతు పలకడం చాలా సంతోషంగా ఉందని సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇర్కోడ్ మధిర గ్రామమైన హనుమంతుపల్లిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్, వైస్ ఎంపీపీ యాదగిరి, ఎంపీటీసీ బొర్ర బాబు, ఉపసర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మందపల్లి సర్పంచ్ కొమ్ము రాజయ్య పిలుపునిచ్చారు. శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పన్యాల రాజవెంకటరెడ్డి, గ్రామ అధ్యక్షుడు కృష్ణయాదవ్, వార్డు సభ్యులు కొమురయ్య, నాయకులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): సిద్దిపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి హరీశ్‌రావుకు భారీ మెజార్టీ ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, బీఆర్‌ఎస్‌వీ, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

మర్కూక్/జగదేవ్‌పూర్(గజ్వేల్): గజ్వేల్‌లో కేసీఆర్ గెలుపు అభివృద్ధికి మలుపు అని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శనివారం రాయవరంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచ్ పావని కనకరాజు, ఉపసర్పంచ్ మహేష్, నాయకులు గణేష్, శ్రీశైలం, శ్రీనివాస్, అరవింద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్‌కే మద్దతు తెలుపుతున్నామని మర్కూక్ మండల మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎండీ అన్వర్ బాషా తెలిపారు. శనివారం మండలంలోని ఎర్రవల్లిలో మండల బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి సమక్షంలో నూతన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

త్వరలో జిల్లా కమిటీ ఏర్పాటు

సిద్దిపేటకమాన్: జిల్లాలోని అన్ని మండల శాఖలను ఏకతాటిపై తెచ్చి నూతన జిల్లా కమిటీ ఏర్పాటు చేస్తామని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నరేందర్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు.



బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం



చిన్నకోడూరులో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి హరీశ్ సతీమణి శ్రీనిత

సిద్దిపేటజోన్/ చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రజా సంక్షేమం కోరే బీఆర్‌ఎస్ కావాలో.. అభివృద్ధి నిరోధకులుగా మారిన కాంగ్రెస్, బీజేపీలు కావాలో ప్రజలు ఆలోచన చేయాలని మంత్రి హరీశ్‌రావు సతీమణి శ్రీనిత కోరారు. శనివారం మండల కేంద్రంలో మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిద్దిపేట రూపురేఖలు మార్చిన హరీశ్‌రావుకు మనమంతా అండగా నిలువాలన్నారు. సిద్దిపేట ప్రజలు ఓటర్లు కాదని, మా కుటుంబ సభ్యులని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో మెజార్టీ మరింత పెంచి రికార్డు సృష్టించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ ఉమేష్ చంద్ర, ఎంపీటీసీలు శారద, శ్రీనివాస్, నేతలు రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం మరింత ప్రగతి పథంలో సాగాలంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలని సూచించారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు కవిత, శ్రీదేవి, తస్లిమ్, పూర్ణిమ, కవిత, శోభారాణి, జయ, సాయి ఈశ్వర్, శ్రీనివాస్ యాదవ్, సురేష్, విఠోభ, వజీర్, తదితరులు పాల్గొన్నారు.

‘గండిపల్లి’ని ఎందుకు పూర్తి చేయలే..?

- హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్



గండిపల్లిలో పొన్నంకు స్వాగతం పలుకుతున్న మహిళలు

అక్కన్నపేట(హుస్నాబాద్): అధికారంలో ఉండి పదేళ్లు గడిచినా గండిపల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయలేదని, ఈ అసమర్థ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను ఓటు ద్వారా ఇంటికి సాగనంపాలని హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ప్రజలను కోరారు. శనివారం మండలంలోని ధర్మారం, తుర్కనవానికుంట, పోతారం(జే), గండిపల్లి, పంచరాయితండా, కుందనవానిపల్లి, మైసమ్మవాగు తండాతో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో వస్తే 3 గంటల కరెంట్ అంటూ బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ అని, అధికారంలో రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అయిలయ్య, సృజన్‌కుమార్, తిరుపతినాయక్, జనార్దన్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

పొన్నం సతీమణి ప్రచారం

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని సముద్రాలలో పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, మాజీ సర్పంచ్ దొమ్మాట జగన్‌రెడ్డి, నారాయణరెడ్డి, శంకర్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

నీటి గోస తీర్చాం.. అభివృద్ధి చేశాం



మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న సతీశ్‌కుమార్



మాట్లాడుతున్న వినోద్‌కుమార్, పక్కన సతీశ్‌కుమార్

- హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్

హుస్నాబాద్: 2014కు ముందు నీటి కోసం ఆడబిడ్డలు అరిగోస పడ్డారని.. తెలంగాణ వచ్చిన తర్వాత మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగు నీరు అందుతుందని హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌తో కలిసి హుస్నాబాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే వందశాతం దళిత బంధు, బీసీ బంధు, డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. 24 గంటల కరెంట్ ఇస్తున్నామని పట్టణంలో లైట్లు, రహదారులు, మురికి కాలువలు నిర్మించుకొని పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దుకున్నామని పేర్కొన్నారు. హుస్నాబాద్ అన్నిరంగాల్లో సమగ్ర అభివృద్ధి చెంది ప్రగతి పథంలో ముందుకెళ్తుందన్నారు. మిడ్‌మానేర్ ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో 23వేల ఎకరాలకు సాగునీటి అందిస్తున్నామని తెలిపారు. దేవాదుల ద్వారా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు 17 వేల ఎకరాలకు, శనిగరం ప్రాజెక్టు ద్వారా 15 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం బీజేపీకి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ వేణయాదవ్ బీఆర్ ఎస్‌లో చేరగా ఆహ్వానించారు.

ప్రత్యర్థులను శత్రువులుగా చూడొద్దు: వినోద్‌కుమార్

రాజకీయాల్లో ప్రత్యర్థులను శత్రువులుగా చూడొద్దని, ప్రజాసేవే ముఖ్యమని రాష్ట్ర ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో సీఎంను మార్చాలంటే మతకల్లోలాలు, అలజడులు ఉండేవని, బీఆర్‌ఎస్ పాలనలో కర్ఫ్యూ, రాజకీయ అలజడి లేదన్నారు. పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్‌కు ఒక్క మెడికల్ కళాశాల తీసుకురాలేదని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు వాల సుప్రజ, గూళ్ల రాజు, పెరుక భాగ్యరెడ్డి, బొల్లి కల్పన, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాష తదితరులు ఉన్నారు.

దళితులకు సముచిత స్థానం

హుస్నాబాద్‌రూరల్: కేసీఆర్ పాలనలో దళితులకు సముచిత స్థానం దక్కిందని హన్మకొండ జెడ్పీ చైర్మన్ మారంపెల్లి సుధీర్‌కుమార్ అన్నారు. శనివారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన దళిత ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దళితులు బాగుపడలేదని, ఎప్పుడో ఇందిరమ్మ భూములు ఇస్తే ఇప్పటికి వాటి హద్దులు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని విమర్శించారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ సాయన్న, సర్పంచ్‌లు ప్రవీణ్, మాజీ ఎంపీటీసీలు వెంకటస్వామి, కోతి రాంచంద్రం, కౌన్సిలర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **MADHAVANENI RAGHUNANDAN RAO, 1-94, BOPPAPUR VILLAGE, DUBBAK MANDAL, SIDDIPET DISTRICT - 502108**

Name of political party: **BHARATIYA JANATA PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY ELECTIONS-2023**

*Name of Constituency: **41-DUBBAK**

I, **MADHAVANENI RAGHUNANDAN RAO** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	XI Addl CMM Secunderabad Court.	Cr.No.:393/2020, Dated: 1-11-2020	Under Investigation	U/s. 171B r/w 171E and 123 of The Representation of the People Act, 1951.
2	Addl JFCM, Sangareddy Court.	Cr.No.: 19/2008, Dated: 28-07-2007	Under Investigation	U/s. 151 of CRPC.
3	JFCM, Dubbak Court.	Cr.No.:240/2020, Dated :24-08-2020	Under Investigation	U/s. 143, 188, 341 r/w 34 of IPC.
4	JFCM, Siddipet Court.	Cr.No.:242/2020,, Dated:15-06-2020	Under Investigation	U/s. 143/341, 188 of IPC, 51 DMA.
5	JFCM, Kamareddy Court.	Cr.No.:08/2023, Dated :05-01-2023	Under Investigation	U/s. 323, 504, 149, 143, 147, 353, 324 of IPC, 3 PDPPA.
6	JFCM, Suryapet Court.	Cr.No.:126/2021, Dated:10-04-2021	Under Investigation	U/s. 269, 188 of IPC, Sec 57 DM Act.
7	JFCM, Suryapet Court.	Cr.No.:127/2021, Dated:10-04-2021	Under Investigation	U/s. 188 of IPC.
8	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:193/2022, Dated:28-05-2022	Under Investigation	U/s. 341, 342, 504, 506 r/w 149 of IPC.
9	JFCM, Medak Court.	Cr.No.:06/2022, Dated:04-01-2022	Under Investigation	U/s. 151 of CRPC.
10	JFCM, Siddipet Court.	Cr.No.:185/2023, Dated:07-10-2023	Under Investigation	U/s. 3(r) of SCST Act, 2005.
11	JFCM, Dubbak Court.	Cr.No.:226/2023, Dated:10-09-2023	Under Investigation	U/s. 341, 291, 186, 188 r/w 149 of IPC.
12	JFCM, Gajjwal Court.	Cr.No.:47/2012, Dated:23-07-2012	Under Investigation	U/s. 151 of CRPC.
13	JFCM, Dubbak Court.	Cr.No.:49/2018, Dated:19-07-2018	Under Investigation	U/s. 151 of CRPC.
14	Pr. JFCM, Siddipet Court.	Cr.No.:35/2018, Dated:12-02-2018	Under Investigation	U/s. 151 of CRPC.
15	Addl JFCM, Siddipet Court.	Cr.No.:190/2017, Dated:15-09-2017	Under Investigation	U/s. 151 of CRPC.
16	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:332/2010, Dated:05-09-2010	Under Investigation	U/s. 151 of CRPC.
17	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:52/2011, Dated:19-02-2011	Under Investigation	U/s. 151 of CRPC.
18	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:54/2011, Dated:22-02-2011	Under Investigation	U/s. 151 of CRPC.
19	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:159/2011, Dated:14-05-2011	Under Investigation	U/s. 151 of CRPC.
20	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:255/2011, Dated:22-07-2011	Under Investigation	U/s. 151 of CRPC.
21	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:331/2011, Dated:02-10-2011	Under Investigation	U/s. 151 of CRPC.
22	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:328/2011, Dated:29-09-2011	Under Investigation	U/s. 151 of CRPC.
23	Addl JFCM, Sangareddy Court.	Cr.No.:425/2011, Dated:17-12-2011	Under Investigation	U/s. 151 of CRPC.
24	JFCM, Suryapet Court.	Cr.No.:20/2021, Dated:07-02-2021	Under Investigation	U/s. 143, 144, 147, 148, 332, 333 r/w 149 of IPC, 7(1A) of PLA, 1932.
25	JFCM Sangareddy Court.	Cr.No.: 67/2020 Dated:03-02-2020	Under Investigation	U/s. 376, 328, 506, IPC, 67(A), 84(C), IT Act 2008.
26	XXIV AMM Court, Rangareddy	Cr.No.: 685/2019 Dated:08-11-2019	Under Investigation	U/s. 188 IPC
27	JMM Medchal Court	Cr.No.: 409/2023, Dated:01-09-2023	Under Investigation	U/s. 151 of CRPC

(B) Details about cases of conviction for criminal Cases

Sl.No.	Name of Court & date(s) of order(s)	Description of offences & punishment imposed	Maximum Punishment Imposed
	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

* In the case of election of Council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.